క్లుప్తంగా

నేడు ముగ్గుల పోటీలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): భారత జాగృతి ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాలుర మైదానంలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. వెంకటరాంమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో పాటు పతంగుల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన వారు ఉదయం 9 గంటలలోపు మైదానంలో హాజరు కావాలని కోరారు.

ఫైర్‌సేఫ్టీపై అవగాహన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మండలం పరిధిలోని జేపీఎన్‌సీ కళాశాలలో శుక్రవారం ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఈమేరకు అగ్ని మాపక సిబ్బంది గ్యాస్ సిలిండర్ పేలిన క్రమంలో తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు వివరించారు. చైర్మన్ రవికుమార్, సుజీవన్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు ..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జేపీఎన్‌సీలో శుక్రవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు, అధ్యాపకులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

జడ్చర్ల: మండలంలోని కోడ్గల్ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శుక్రవారం జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు పలువురు బాలికలు ఎంపికయ్యారు. జూనియర్ బాలికల విభాగంలో రోజ, మౌనిక, వినిత, కృష్ణవేణి, సరిత, శ్రీవాణి, కల్పన, రజిత, హరిత, శివానిచంద్ర, మీనాక్షి, భార్గవి, నందిని, దీక్షిత, జ్యోతి, సంధ్య, స్టాండ్ బైగా భవాని, అనూష ఎంపికయ్యారు. విద్యార్థినులను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, హెచ్‌ఎం శ్రీనివాసులు అభినందించారు. వీరు ఈ నెల 15 నుంచి 17 వరకు ఆసిఫాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

గొర్రెల పంపిణీ చేపట్టాలి



నారాయణపేట రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత పంపిణీ చేయాల్సిన గొర్రెల యూనిట్లపై దృష్టి సారించాలని కోరుతూ గొర్రెకాపరుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. 2019లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండోవిడత గొర్రెల పంపిణీపై నిర్ణయం తీసుకుని లబ్ధిదారులతో డీడీలు కట్టించుకున్నారని గుర్తుచేశారు. మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయలేదని, అప్పులు తీసుకొచ్చి ప్రభుత్వానికి డబ్బులు కట్టి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాజు, చెన్నప్ప, మల్లప్ప, కృష్ణయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

ఘనంగా కర్తవ్యబోధ్ దివస్



నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్‌వీఎస్ కళాశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కర్తవ్య బోధ్‌దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ.. యువత సెల్‌ఫోన్‌లకు బానిస కావొద్దని, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయొద్దన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, యువత దేశరక్షణకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సురేష్, రషీద్, శేషమ్మ, భగవంత్‌రెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.



కోయిల్‌కొండ చౌరస్తాలో..



మరికల్ గ్రామంలో..



రాచాలలో వివేకానంద జయంతి



రంగారెడ్డిగూడలో..

వేడుకగా వివేకానంద జయంతి



జిల్లాకేంద్రంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వేడుకలు

సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని మున్సిపాలిటీలు, పట్టణాలు, గ్రామాలు, మండల కేంద్రాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకగా నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతులు అందజేశారు. బీవీపీ చీఫ్ ప్యాట్రన్ మనోహర్‌రెడ్డి, పాలమూరు అధ్యక్షుడు పి.రమేష్‌చందర్, జి.పాండురంగం, పాల్గొన్నారు.

వివేకానంద విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, రామకృష్ణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 82 మంది రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, డాక్టర్ మహేందర్‌రెడ్డి, సమితి జిల్లా కోఆర్డినేటర్ రాజమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం చేస్తే ఒత్తిడిని జయించవచ్చని హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వరకాలనీలో ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించారు. తోట హరి, ఆంజనేయులు, వేణుగోపాల్, రఘుకరణం పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సీనియర్ న్యాయవాది మనోహర్‌రెడ్డి, డాక్టర్ శ్యామూల్, రమణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో రక్తదానం చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు సునీల్‌కుమార్, కరుణాకర్‌గౌడ్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంవీఎస్‌లో ప్రిన్సిపాల్ పద్మావతి, సత్యనారాయణగౌడ్, రాఘవేందర్, స్వరూప్, నిరంజన్‌గౌడ్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చిన్నచింతకుంట మండలంలోని నెల్లికొండిలో వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్లికార్జున, మణివర్మ, సాయికుమార్, మారుతి, శివకుమార్, నరేష్ ఉన్నారు. మున్సిపాలిటీ వైస్‌చైర్ పర్సన్ సారిక, కౌన్సిలర్లు, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. సరస్వతి శిశుమందిరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

దేవరకద్ర మండల కేంద్రంలో సర్పంచ్ విజయలక్ష్మి, బీజేపీ, వీహెచ్‌పీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో వేడుకలు జరిగాయి. రాచాలలో సర్పంచ్ తిరుపతయ్య, శెట్టిశేఖర్, కృష్ణ, కురుమూర్తి, చక్రపాణిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బొక్క శ్రీనివాసులు, మడిగల శ్రీనివాసులు, రాము, మురళీ, అన్వర్, మోహన్‌బాబు, జగన్నాథం, వీరబసవయ్య తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట మండల పరిధిలో వేడుకల్లో యువజన సంఘాల అధ్యక్షులు రాజు, పాండు, రఘు, శివ, సర్పంచ్‌లు పాండు, భూపాల్‌రెడ్డి, వెంకటేష్, సత్యం ,నర్సింహ, రఘు, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్ మండల పరిధిలో ఆయా గ్రామాల నాయకులు కిషన్‌రావు, కిష్టన్న, శ్రీకాంత్, ఆంజనేయులు, జహంగీర్, జయన్న, సాంబశివుడు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

భూత్పూర్ చౌరస్తాలో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్, సి.నర్సింహులు, బీజేపీ నాయకులు సత్యయ్య గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లప్ప, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, వెంకట్‌రాజు ఉన్నారు.

కోయిల్‌కొండలోని గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. రాజాపూర్ పరిధిలోని రంగారెడ్డిగూడలో సర్పంచ్ శశికళారెడ్డి, ఉపసర్పంచ్ రాములుగౌడ్, నాయకులు లక్ష్మీనారాయణ, శివప్రసాద్, రవికుమార్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్‌లో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, సర్పంచ్ రాంలాల్, రహీం, ఫజల్, బాషా, షఫీ, ఇమ్రాన్, భరత్, అరుణ్, యాదయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో రక్తదాన శిబిరం



కౌకుంట్లలో ..



జడ్చర్లలో..



జిల్లాకేంద్రంలో ..



మూసాపేటలో..

ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ



జిల్లాకేంద్రంలో టోర్నీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పిల్లలమర్రి రోడ్డు సమీపంలోని ఎండీసీఏ మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న క్రికెట్ టోర్నీ శుక్రవారం ప్రారంభమైంది. యువజన, పట్టణ, జిల్లా కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, హన్వాడ మండలం నుంచి రెండు, మహబూబ్‌నగర్ మండలం నుంచి రెండు జట్లు పాల్గొంటున్నాయి. మొదటి రోజు మ్యాచుల్లో హన్వాడ మండలానికి చెందిన 1, 2 జట్లు, ఎన్‌ఎస్‌యూఐ జట్లు విజయం సాధించాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, సీనియర్ నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, డీసీసీ ప్రధాన సిరాజ్‌ఖాద్రీ, రాములుయాదవ్, అజ్మత్‌అలీ, రమేశ్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: మున్ననూర్‌లో ఎంపీఎల్–6 పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ జంగయ్య నాయకులు మల్లికార్జున్ రెడ్డి, సాయిలు, వెంకటయ్య, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు' విడుదల చేయాల్సిందే

మహబూబ్‌నగర్ న్యూటౌన్(హన్వాడ): దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని, లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.జంబులయ్య అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్‌మాదిగ, డబ్బారాములు, బాలకిష్టయ్య, హన్మంతు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత అధికారులను వేధిస్తున్నారు



మహబూబ్‌నగర్ రూరల్: దళిత అధికారులను కొందరు వేధిస్తున్నారని.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ పార్థసారథి, రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శుక్రవారం ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో సమావేశంలో మాట్లాడారు. అధికారుల మనోభావాలు దెబ్బతినేలా కొందరు ప్రచారం చేస్తున్నారని.... కానీ ప్రచారం చేస్తున్నవారే గతంలో అనేక అవినీతి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. అలాంటి వారు అధికారులపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య, నాయకులు నరేష్, కృష్ణ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్/దేవరకద్ర : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి అన్నారు. జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకొని గోపన్‌పల్లికి చెందిన నాయకుడు సురేందర్ రెడ్డి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రామంలో ఉచితంగా నిర్వహించిన మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉచిత క్యాంపులో వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సురేందర్ రెడ్డి కుటుంబసభ్యులను అభినందించారు. అనంతరం గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ రెడ్డి, మండల నాయకులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఫకీరన్న, బుచ్చన్న పాల్గొన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంబంధించిన స్టిక్కర్‌ను ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తన కారుకు శుక్రవారం అంటించారు. అదేవిధంగా దేవరకద్ర మార్కెట్ యార్డు ప్రముఖ వ్యాపారి జి.వెంకటకృష్ణయ్య మృతి చెందగా నివాళిఅర్పించారు. కుమారుడు సుదర్శన్‌ను పరామర్శించారు.

గ్రామీణులకు పథకాలు అందించడమే లక్ష్యం

మిడ్జిల్: గ్రామీణ ప్రాంతాల వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యంమని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. శుక్రవారం మసిగొండ్లపల్లిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమతమ్మతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిత్తరంజన్ దాస్

విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు



జేపీఎన్‌సీ కళాశాలలో బొమ్మల కొలువు, గాలిపటాలతో విద్యార్థులు



జ్ఞానభారతి స్కూల్‌లో హరిదాసు, గోపికల వేషధారణ



జడ్చర్లలో హరిదాసు వేషధారణలో చిన్నారి



భూత్పూర్‌లో..



జిల్లాకేంద్రంలో..



సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. జేపీఎన్‌సీ, జ్ఞానభారతి స్కూల్ తదితర విద్యాలయాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు.

విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగమైన దుర్గావాహిని ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని శివశక్తినగర్ ప్రజ్ఞ స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జి.చంద్రయ్య, కార్యదర్శి లక్ష్మీనారాయణ, దుర్గావాహిని ప్రాంత సహ ప్రముఖ్ సింధూజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జడ్చర్ల పట్టణంలోని అక్షరకాన్సెప్ట్‌స్కూల్‌లో అమ్మసేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. చిన్నారుల వేషాధారణలు, ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. సమితి నిర్వాహకురాలు రేణుక, ఆర్య వైశ్య మహిళాసంఘం నాయకురాలు పద్మలీల, ఉమెన్స్‌వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకురాలు బాలమణి, విజయలక్ష్మి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

భూత్పూర్ పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

• అధికారులపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆగ్రహం

వాడివేడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సుశీల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఎంపీటీసీలు, ఎంపీపీ అప్పటికీ రాకపోవడంతో అధికారం కోల్పోయినందున వారికి సభకు రావడానికి ఆసక్తిలేదేమో.. అలాంటప్పుడు సమావేశం వాయిదా వేయాల్సిందని ఎంపీడీఓ లక్ష్మీదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పది నిమిషాల తర్వాత ఎంపీపీతో పాటు మరికొందరు ఎంపీటీసీలు రావడంతో సమావేశం ప్రారంభమైంది. అధికారులు నివేదికలు చదవి వినిపించారు. రంగారెడ్డిగూడ సర్పంచ్ శశికళారెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించాలని మూడేళ్లుగా ప్రతి సమావేశంలో విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు సమస్యలు పరిష్కరించడంలేదని సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కాకపోవడం విషయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గతం గురించి మాట్లాడనని.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా ఒకసారి సభ దృష్టికి వచ్చిన సమస్యలు మరో సమావేశంలో తిరిగి ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల శివారుల్లో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్రభుత్వానికి చెందాల్సిన 10శాతం భూమిని గుర్తించాలని సూచించారు. మండలంలోని గ్రామాల శివారుల్లో ఉన్న చెరువులు, కుంటలు గుర్తించి వాటిలో ఎఫ్‌టీఎల్ మార్క్ చేయాలని ఆదేశించారు. మండలంలో అసైన్డ్ భూమిని గుర్తించి పూర్తి సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డికి సూచించారు. నిబంధనల ప్రకారం కాకుండా గ్రామాల్లోని చెరువుల్లో మట్టిని తోడేశారని అందువల్లే యన్మన్‌గండ్లలో చెరువు తెగిపోయిందని అన్నారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సమస్యలను పరిష్కరించేదిశగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించి బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఏఓ నరేందర్, ఏఈ సుజాత పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన శ్రీచైతన్య విద్యార్థులు



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్(ఐఏపీటీ) నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షలో జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారు ప్రకటించిన 312 మంది విద్యార్థుల్లో శ్రీ చైతన్య నుంచి 132 మంది ఎంపికైనట్లు అకాడమిక్ డైరెక్టర్ విద్య, చైర్మన్ శ్రీధర్ తెలిపారు. ఇందులో జిల్లా కేంద్రం శ్రీ చైతన్య ఐపీఎల్‌కు చెందిన కృష్ణప్రియా, దీక్షిత, నందిని, ఉమేష్‌సాయిచంద్ర ఉన్నట్లు వివరించారు. వీరు ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్ పరీక్షలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

ఆల కుటుంబసభ్యులకు పరామర్శ

భూత్పూర్: అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను వనపర్తి జెడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆల శశివర్ధన్ రెడ్డికి నివాళి అర్పించారు.

దేవరకద్ర రూరల్: లక్ష్మీపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.